విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
చంద్రుగొండ, కరకగూడెం, పాల్వంచ రూరల్, ఇల్లందు రూరల్, దుమ్ముగూడెం
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం 03, మార్చి 2026

# తుమ్మలచెరువు గుట్టల్లో అగ్ని కేళి

- బూడిదవుతున్న పచ్చని అరణ్యం
- సిబ్బంది పట్టణాలలో నివాసము ఉండడమే ప్రధాన కారణం.
- అటవీ అక్రమార్కులకు అధికార సహకారం ఎందుకు?
- అటవీశాఖ అధికారులారా పరిశీలించండి..



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** - అశ్వాపురం మండల పరిధిలోని తుమ్మలచెరువు ప్రాంతానికి చెందిన కాకతీయుల నాటి చెరువు హద్దులుగా ఉన్న గుట్టలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతం, భారీ వృక్ష సంపద, పచ్చని ప్రకృతి సోయగాలు ఒక్కొక్కటిగా బూడిదై నేలరాలుతున్నాయి. ఆదివారం సాయంత్రం మొదలైన మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

2 లో..

## ప్రజా సేవలో అంకుబాబు ముద్ర అభినందనీయం

- సుదీర్ఘ కాలం సమర్థవంతంగా సేవలు అందించిన ఎంపీడీవో అంకుబాబు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

2 లో..



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** - ఎంపీడీవోగా ప్రజా సేవలో అంకుబాబు అభినందనీయుడని, ప్రభుత్వ శాఖల అధికారులు తన పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయని గుర్తించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సుదీర్ఘకాలం పనిచేసిన అంకుబాబు పదవీ విరమణ మహోత్సవం చాతకొండ రోడ్డులోని ఓం సాయి ఫంక్షన్ హాల్ సోమవారం ఘనంగా జరిగింది.

## ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి



- విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- గత సంవత్సరాల ప్రశ్నా పత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలి
- పదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.




## స్వచ్ఛత-- పరిశుభ్రత కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

మున్సిపాలిటీ " స్పెషల్ డ్రైవ్ " కార్యక్రమంలో భాగంగా



7 లో..

# తుమ్మలచెరువు గుట్టల్లో అగ్ని కేళి



**-పత్తి పంట కోసం పచ్చని అడవుల దహనం?**

ప్రతి సంవత్సరం వేసవి రాగానే వందల ఎకరాల అటవీ భూమిని కావాలనే తగలబెట్టి పత్తి పంట సాగుకు భూ ఆక్రమణలకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ భూములను మంటలతో ఖాళీ చేసి తర్వాత సాగుకు మార్పిడి చేయడం కొందరి పన్నాగంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. "నిమ్మకు నీరెత్తినట్లుగా, అధికారులు నిద్ర వ్యవస్థలో, అవినీతిక సహకరించి నాయకుల తో లాల్చబడి రాజకీయ లబ్ధి కోసం మౌనంగా ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పచ్చని పీఠభూములు క్రమంగా వెలవెలబోతూ, అరణ్య సంపద అంతరించిపోతోందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల జాడే లేదు..రెండు రేంజ్‌లకు ఒకే అధికారి, బీట్ సిబ్బంది సమీపంలో లేకపోవడం,,గ్రామాల్లో విధులు - పట్టణాల్లో నివాసం,ఫైర్ సీజన్‌లో ముందస్తు చర్యల లోపం..ఈ కారణాలతో అటవీ అగ్నిప్రమాదాలు నియంత్రణలోకి రాకపోతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడవిని కాపాడాల్సిన అధికారులు గుట్టలు కాలిపోతుంటే కనిపించకపోవడం స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తోంది.

**-పర్యావరణానికి పెను ప్రమాదం**

అడవులు కేవలం చెట్లు కాదు -- అవి వర్షపాతం, వన్యప్రాణులు, భూగర్భ జలాలు, జీవ వైవిధ్యానికి ప్రాణాధారం. ఈ ప్రాంతం కాలిపోతే వన్యప్రాణులు ఆవాసాలు కోల్పోతాయి. భూగర్భ జలమట్టం పడిపోతుంది. గాలి కాలుష్యం పెరుగుతుంది. గ్రామీణ వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది. వెంటనే చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు, స్థానిక ప్రజలు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు డిమాండ్లు చేస్తున్నారు. ఫైర్ పాయింట్లను గుర్తించి మ్యాపింగ్ చేయాలి. స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి తక్షణ స్పందన బృందాలు సిద్ధం చేయాలి. ఫైర్ బ్లోయర్లు, ఫైర్ లైన్లు, వాటర్ ట్యాంకర్లు సిద్ధంగా ఉంచాలి. నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలి. డ్రోన్ పర్యవేక్షణ ద్వారా భూ ఆక్రమణలను అరికట్టాలి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి. ప్రతి సంవత్సరం ఇదే కథ పునరావృతం అవుతుంటే బాధ్యత ఎవరిపై? అగ్నికి ఆహుతి అవుతున్న అరణ్యాన్ని కాపాడటం అధికారుల ధర్మం కాదా అని ప్రశ్నిస్తున్నారు.

**-పల్లెల్లో ఉద్యోగం. పట్టణాల్లో నివాసం అన్న ధోరణి కొనసాగితే అడవులు ఎలా రక్షితమవుతాయి?**

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టి, అటవీ ప్రాంతాన్ని రక్షించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు. "అడవిని కాపాడండి -- పర్యావరణాన్ని పరిరక్షించండి" అంటూ పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు. మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో, అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు. విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు.




అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో అంకుబాబు ముద్ర అభినందనీయం

ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై అంకుబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా అంకుబాబు సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల మనసు గెలుచుకున్న అధికారిగా ఆయన సేవా నిరతిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల వల్లనే ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతాయని, అంకుబాబు తన పదవీ కాలంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేశారని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసుకున్న ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా రాధికా కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవం





మణుగూరు రూరల్,సూర్య(మేజర్ న్యూస్ )- మణుగూరులోని రాధికా కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, గంగిరెడ్డి తరుణ్ రెడ్డి( ఐఆర్ఎస్) స్థానిక శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు, మణుగూరు డిఎస్పి వంగ రవీందర్‌రెడ్డి,ఎంఈఓజి.స్వర్ణ జ్యోతి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ యుగంధర్‌రెడ్డి హాజరయ్యారు. అతిథులు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదగాలని అదేవిధంగా జీవితంలో ఉన్నత శిఖరాలు చేరాలంటే వ్యక్తికి కావాల్సింది క్రమశిక్షణతో కూడుకున్నటువంటి నైపుణ్యాలు అని అవన్నీ కేవలం విద్యాలయంలోనే దొరుకుతాయని పాఠశాల దశ నుంచే అవన్నీ కూడా విద్యార్థులు అలవర్చుకొని ఉన్నత శిఖరాలు చేరాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు నైపుణ్యాలతో కూడుకున్నటువంటి విద్యను అందించడంలో రాధిక కాన్సెప్ట్ స్కూల్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని ఎంతోమందికి విద్యను అందిస్తూ వారి ఎదుగుదలకు దిక్సూచిగా మారిందని అతిథులు పేర్కొన్నారు. విలువలతో కూడినటువంటి విద్యను అందించడంలో రాధిక కాన్సెప్ట్ స్కూల్ అగ్రగామి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణం తలపించేలా వేడుకల్ని నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు పలువురి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలనలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్ జై సింహా రెడ్డి, గంగిరెడ్డి సంపత్ రెడ్డి, నూకారపు రమేష్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం నరేష్ , ఇన్చార్జి ఉషా కీర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథులు చేత బహుమతుల ప్రధానం చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను, పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.



# సహజసిద్ధమైన రంగులతో హోళీ జరుపుకోవాలి

- మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు
- ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలను కోరారు. హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన కూడళ్లలో, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

-త్రాగునీటికి ప్రజలు ఇబ్బంది పడొద్దు
-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని.. త్రాగునీటికోసం ప్రజలు ఇబ్బందులు పడొద్దని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.పినపాక మండల ప్రజల కోసం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వద్ద రూ 65 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ట్యాంక్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, మిషన్ భగీరథ డి ఈ, బయ్యారం సర్పంచ్ వాగబోయిన చందర్ రావు, ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి,పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య,భూపాలపట్నం సర్పంచ్ తోలేం స్వప్న, ఉపసర్పంచ్ నిట్టా శిరీష, ఉప్పాక సర్పంచ్ మట్టా బాబురావు, ఉపసర్పంచ్ కోడెం రామ్మోహన్ రావు, తోగ్గూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ అచ్చా నవీన్, పినపాక సర్పంచ్ అరిగేల అలివేలు, జగ్గారం సర్పంచ్ గొగ్గెల సుహాసిని, పాతరెడ్డిపాళెం సర్పంచ్ నాగమణి, పాండురంగాపురం సర్పంచ్ ఈసం భవతి, జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్, గంగిరెడ్డి వెంకటరెడ్డి వర్తక సంఘం అధ్యక్షులు గోలి సురేష్,ఇరిగేషన్ ఏఈ నరేష్, హౌసింగ్ ఏఈ బురుగు వెంకటేష్,పేరం వెంకటేశ్వర్లు, తోలేం కళ్యాణి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఉడుముల లక్ష్మారెడ్డి, ఆరె నవీన్, బండారు సాంబశివరావు, పొనుగోటి చందర్ రావు, చిట్టీమల్ల సతీష్, కొర్స ఆనంద్,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

-కొత్తగూడెం అభివృద్ధిపై కలెక్టరుకు వివరించిన శాసనసభ్యులు
-ప్రజా సమస్యల పరిష్కారంలో సహకరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అంకిత్'ను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్'లు కలెక్టర్‌కు పూలబొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కొత్తగూడెంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు. పాలనలో, సమస్యల పరిస్కారం మరింత వేగం పెరుగుతుందని కూనంనేని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు, పారిశ్రామిక ప్రాముఖ్యతను కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే, ప్రజా సమస్యలపై ఎల్లవేళలా స్పందించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# ప్రధాన రహదారికి రూ 50 లక్షలతో మరమ్మత్తులు

-పనులు నాణ్యతగా ఉండాలి
-రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పాయం





మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో రూ 50 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. గత కొద్ది నెలలుగా ఈ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, స్కూల్ బస్సులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృషితో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ కొర్సా ఆనంద్, తమ్మిశెట్టి సాంబశివరావు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క రోగిని స్వయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణీలను, ఇటీవల ప్రసవించిన తల్లులను కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తాజాగా జన్మించిన శిశువును ఆశీర్వదించారు. అనంతరం ఓ పి విభాగం, ల్యాబ్‌ను పరిశీలించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని బీపీ పరికరంతో స్వయంగా బీపీ పరీక్ష చేయించుకుని సిబ్బందితో మాట్లాడారు. పేషంట్ల సౌకర్యార్థం అదనంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,కొర్సా ఆనంద్,సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్,గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 03, మార్చి 2026

# తెలంగాణ కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ప్రజానాట్యమండలి భద్రాద్రి జిల్లా నాయకత్వం**
**– కళాకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, ఉద్యోగాలు ఇవ్వాలి**
**–వేముల కొండలరావు**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కళాకారుల సమస్యల పరిష్కరించి కళాకారులను అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి తెలంగాణ ప్రజానాట్యమండలి భద్రాద్రి జిల్లా కమిటీ తరఫున డిమాండ్ తో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు మాట్లాడుతూ ప్రజల సంస్కృతి, జీవనశైలి దేశ సాంస్కృతిక రంగాన్ని తెలియజేస్తుందన్నారు. శ్రమజీవుల జీవితాల నుండి ఉద్భవించిన సజీవ జానపద కళలు మనకు అపారంగా ఉన్నాయని పౌరాణిక, చారిత్రక పద్య నాటకాలు మన తెలుగు జాతికి సొంతం అని, జీవిత వాస్తవాలకు ప్రతిబింబాలైన ఆధునిక నాటకాలు మనకు గణనీయంగా ఉన్నవి కానీ "అంగట్లో అన్నీ ఉన్నా...అల్లుడి నోట్లో శని ఉంది" అన్నట్టు కళారంగాన్ని ప్రోత్సహించడంలో పాలకులు తగినంత శ్రద్ధ వహించకపోవడమే చాలా బాధాకరమని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతిక రంగానికి ప్రోత్సాహక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు కానీ ప్రకటనలతోనే సరిపెట్టుకోకుండా ఆచరణకు నోచుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ కళా రంగాలకు చెందిన కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రతి కళాకారుడికి హెల్త్ కార్డులు, బస్ పాసులు ఇవ్వాలని, కళాకారుల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలని, సాంస్కృతిక రంగంలోని కళా ప్రకృతులైన నాటక, జానపద, సాంప్రదాయ, వృత్తి, యక్షగాన, గిరిజన వివిధ కళారూపాలన్నింటినీ కాపాడాలన్నారు. అదేవిధంగా సాంస్కృతిక రంగానికి రూ1000కోట్లుబడ్జెట్లో కేటాయించాలని, అంతరించిపోతున్న జానపద కళలను పరిరక్షించుటకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పించాలని, దేవస్థాన ఉత్సవాలలో విధిగా వృత్తి కళాకారులకు ప్రదర్శన అవకాశాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కళాకారులకు నెలకు రూ 6వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కళాకారులకు సబ్సిడీ రుణాలు అందజేయాలని, టీవీ చానల్స్ లో మరియు చలనచిత్రాలలో ప్రచారం అవుతున్న అశ్లీల, అసభ్య, విష సంస్కృతిని అరికట్టాలని, రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న ఆధునిక పద్య నాటకాలు, జానపద, యక్షగాన, గిరిజన, కోలాటం, ఒగ్గు, సింధు, డప్పుదళం, బుర్రకథ, కొమ్ము డోలు, తోలుబొమ్మలాట, గంగిరెద్దులు, కాటిపాపలు, బతుకమ్మలు, బంజారా, పల్లె సుద్దులు, రాజన్న దళం, ముస్లిం వాయిద్య కళాకారులు, జమిడిక, బుర్ర, దింస, గుస్సాడి, కోయ వీటితోపాటు సాంప్రదాయ కలలు, లలిత కళలు అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లిశనిగరపు శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కమటం కొమరయ్య, భాషా (జూనియర్ గద్దర్),జిల్లా నాయకులు కె కృష్ణ, డి లక్ష్మి, రాజేశ్వరి, కె రామారావు, పి సంజీవరావు, అల్లి వెంకటేశ్వర్లు, హెచ్ వెంకన్న, ఇ రామారావు, భూక్య బిక్కులాల్, కోట సుందర్ రావు, తాటి నాగరాజు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి -కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# 53వ డివిజన్ లో అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం

**–హాజరైన కార్పొరేటర్ బండి నరసింహారావు**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 53వ డివిజన్ మేదరబస్తిలో ఉన్నటువంటి అంగనవాడి సెంటర్ లో పిల్లలకు అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ బండి నరసింహారావు పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి మరియు అన్నప్రసన్న చేయించడం జరిగినది. అనంతరం కార్పొరేటర్ నరసింహారావు మాట్లాడుతూ గర్భిణులకు బాలింతలకు మరియు పిల్లలకు అంగన్వాడి బడిలో ఇచ్చే పోషకా ఆహారంతో ఇచ్చే ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ పి. సత్యవతి, ఎస్ లక్ష్మి, ఆర్ జ్యోతి మరియు ఆయాలు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్న్యూస్)– జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం పరీక్షా కేంద్రం, తెలంగాణ సామాజిక సంక్షేమ నివాస పాఠశాల బాలుర విభాగంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిబంధనల మేరకు, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ, ప్రశ్నపత్రాల రవాణా మరియు భద్రపరచడం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాయేందుకు తగిన డెస్కులు, సరైన లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో మొత్తం37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ గణితశాస్త్రం పేపర్-1ఏ, వృక్షశాస్త్రం పేపర్-1 మరియు రాజకీయ శాస్త్రం పేపర్-1 పరీక్షలకు జనరల్ విభాగంలో 8,429 మంది, వృత్తిపర (వొకేషనల్) విభాగంలో 1,860 మంది కలిపి మొత్తం 10,289 మంది అభ్యర్థులకు హాజరు కేటాయించగా, అందులో 9,786 మంది హాజరై, 503 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణ, అప్రమత్తత మరియు పారదర్శకతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదుపరి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీ లో సంభధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 03 మార్చ్ 2026

# పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు ప్రతి శాఖ ప్రాధాన్యతగా తీసుకోవాలి**

**-పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల కార్యాచరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి పాలన కార్యాచరణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు.పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై సంపూర్ణ వివరాలను తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంటి పై కప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే ఇంటి యజమానులకు సబ్సిడీ ఇస్తున్నదని అన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడంతో ప్రయోజనం కలుగుతుందని, అవసరమైన వారు ఒఒఒ.జూఎంబతీఋస్త్రష్ఘుతీ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఇంటిపై 1 కిలో వాట్ సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్ ఏర్పాటుకు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ ఏర్పాటుకు 78 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, మిగిలిన నిధులు బ్యాంకు లోన్ ద్వారా సమకూర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగానే తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతుందని, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికకా ర్యాచరణలో మున్సిపల్, పంచాయతీ శాఖలతో పాటు అన్ని శాఖలు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అప్ డేట్ వివరాలు ఎప్పటికప్పుడు గూగుల్ షీట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కొణిజెర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.నేలకొండపల్లి మండలం ముతాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, నేలకొండపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు....

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-నలుగురు ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు.కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి. మల్లేశ్వరి, పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా, సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి. అంజమ్మ, వైద్య, ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలసిన భాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం ఆర్డీవో గా బాధ్యతల స్వీకరించిన ఎన్ శ్రీనివాసరావు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు.

# చోరీ కేసుని చేదించిన వీఎం బంజర్ పోలీసులు

**- పోలీసు అదుపులో నిందితుడు - సొత్తు స్వాధీనం**
**- పోలీసు అదుపులో గుప్తనిధుల తవ్వకాల నిందితులు**
**-మీడియా ముందుకు నిందితులు**
**- మీడియా సమావేశంలో సిఐ ముత్తిలింగయ్య**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

బంగారం దొంగతనం కేసుని వీఎం బంజర పోలీసులు చేదించారు. బంగారం అపహరించిన అగంతకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగయ్య నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... పెనుబల్లి మండలం వీఎం బంజర గ్రామంలోని ఆచారి జులరీ షాప్ లో గత నెల 7వ తేదీన ఒక అగంతకుడు షాపు వారిని మభ్యపెట్టి షోకేస్ లో ఉన్న 9 బంగారం ఉంగరాలు (36గ్రా) అపహరించి అక్కడ నుండి పరారయ్యాడు. షాపు యజమాని ఫిర్యాదుతో రంగంలోకి దిగిన వీఎం పోలీసులు సీఐ ముత్తిలింగయ్య పరిరక్షణలో ఎస్ఐ కే వెంకటేష్ తన సిబ్బందితో గట్టి నిఘాతో విచారణ చేపట్టి పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం భీమవరం కు చెందిన నిందితుడు గొర్రెల సత్యనారాయణగా గుర్తించి వియం బంజర్ బస్టాండ్ ఆవరణంలో తిరువూరు కి వెలుతుండగా ఎస్సై కే. వెంకటేష్ నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టారు. తొంగిలించిన సొత్తుని తిరువూరు లోని లావణ్య కృష్ణ ఫైనాన్స్ వద్ద రూ. 1.20 లక్షలు తాకట్టు పెట్టినట్టు విచారణలో తేలింది. అపహరించిన 9 ఉంగరాలను లావణ్య కృష్ణ ఫైనాన్స్ కస్తుర్తి నాగభూషణరావు వద్దనుండి స్వాధీన పరుచు కున్నారు. నిందితుడు సత్యనారాయణ 2008 నుండి దొంగతనాలు చేయడం ప్రారంభించాడని గుడివాడ, భీమవరం, విజయవాడ, కైకలూరు, కలిదిండి, మచిలీపట్నం,పొన్నూరు, తణుకు, కూచిపూడి, నూజివీడు, వేంసూరు, ఖమ్మం,ఆదోని, ఉయ్యూరు మరికొన్ని ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడిన 28 కేసులు నమోదయి జైలుకు వెళ్లొచ్చాడని ఇటీవల ఉయ్యూరు దొంగతనం కేసులో జైలుకు వెళ్లి జనవరి 21న బెయిల్ పై బయటికి వచ్చి మరల దొంగతనాలు ప్రారంభించాడని సీఐ ముత్తిలింగయ్య వివరించారు.

**గుప్త నిధుల తవ్వకాల నిందితులు అరెస్ట్**

గుప్త నిధుల తవ్వకాలు చేపట్టారని పెనుబల్లి మండలం లో కలకలం రేగింది. గత నెల 20వ తేదీన పెనుబల్లి మండలం లోని ఏరుగట్ల గ్రామంలోని ఊరి బయట కొందరు వ్యక్తులు గుప్త నిధుల కోసం జెసిబి తో తవ్వకాలు చేపట్టారు. అట్టి విషయంపై వీఎం బంజర పోలీసులు పక్కా సమాచారంతో ఆ ప్రదేశానికి పోలీసులు వెళ్లి వారిని పట్టుకోవ డానికి ప్రయత్నించగా అక్కడినుండి వారు పారిపోయారు. పరారైన వారికోసం వీఎం బంజర్ పోలీస్ లు గాలింపు చర్యలు చేపట్టారు. పరారైన నిందితులు సోమవారం పోలీస్ స్టేషన్కు వచ్చి నేరం ఒప్పుకుని లొంగిపోయినట్లు ముత్తి లింగయ్య తెలియజేశారు. జెసిబి, మూడు బైక్లను సీజ్ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వీఎం బంజర్ ఎస్సై కే వెంకటేష్, సిబ్బందిని సీఐ ముత్తిలింగయ్య అభినందించారు.





# భూదాన్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఇటీవల నగరంలోని వెలుగుమట్ల ప్రాంతంలో గల భూదాన్ భూములలో ఇళ్లు కోల్పోయిన నిరు పేదలం దరికీ వెంటనే న్యాయం చేయాలనీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు.ఈ మేరకు పార్టీ ప్రతినిధి బృందం సోమవారం ఇళ్లు కూల్చివేసిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించింది.అనంతరం నిర్వాసితులకు అన్నదానం నిర్వహించింది.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం భూదాన్ భూముల్లో దమన కాండ ను ప్రదర్శించి పేదల ఇళ్లను కూల్చివేసిందన్నారు.ఈ ఘటనలో 30 ఎకరాలలోని వారి ఇళ్లను కూల్చివేసి వారికి నిలువనీడ లేకుండా చేసిందన్నారు.వెంటనే ప్రభుత్వం వారిగి ఇళ్లను అదే శతాపంలో నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని స్పష్ట చేశారు.ఈ కార్యక్రమంలో కురాకుల నాగభూ షణం,మాజీ సూడా ఛైర్మన్ బచ్చు విజయ్, మాజీ బత్తుల ముర ళీపార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,పార్టీ నగర యువజన విభాగం నప్రధాన కార్యదర్శి మాటే టి కిరణ్ పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసం పై యస్.బి.ఐ.టి.లో సదస్సు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో విద్యార్థులనుద్దేశించి కృష్ణ ప్రసంగిస్తూ ప్రపంచ గతిని మార్చగల సత్తా విద్యార్థుల తరగతి గది నుంచే మొదలవుతుందని అభిప్రాయపడ్డారు. నేటి తరం యువత అతి చిన్న విషయాలకే ఆత్మహత్యలకు ప్రేరేపితులు అవుతున్నారని, వ్యక్తిగత అలవాట్లలో మార్పులు, క్రమశిక్షణ ద్వారా వీటిని అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. "క్లాస్‌రూమ్ టు బోర్డ్‌రూమ్" అనే అంశం పై తమ కళా శాల విద్యార్థులకు జీవిత విలువలను, వ్యక్తిగత క్రమశిక్షణ పై అవగాహన కల్పించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా॥జి. ధాత్రి తెలిపారు. తరగతి గదులలో కేవలం జ్ఞానాన్ని మాత్రమే అందిస్తుందని, ప్రపంచం వాటికి పరీక్ష పెడుతుందని తెలిపారు. విద్యావ్యవస్థ కేవలం పరీక్షలు, గ్రేడులు, డిగ్రీలను అందిచడమే గాక పోటీ ప్రపంచంలో ఎదురయ్యే ప్రతి సవాళ్లను ఎదుర్కొని నిలబడగలిగే ధైర్యాన్నిస్తుందని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు .ముఖ్య అతిధి గంపా నాగేశ్వరరావు మాట్లాడుతూ బోర్డ్‌రూమ్ నిర్ణయాలను తీసుకునే, ప్రణాళికలను సిద్ధంచేసే ఖర్మాగారం అని తెలిపారు. తరగతి గది లో నైనా తప్పులు దొర్లే అవకాశం ఉండోచే మో గాని బోర్డ్‌రూమ్‌లలో తప్పుడు నిర్ణయాలు వ్యవస్థను, ఉద్యోగ స్తులను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ తరగతి గదికి బోర్డ్‌రూమ్‌కు ఉన్న ఏకైక పోలిక టీమ్‌వర్క్ అని తెలిపారు. విద్యార్థులు ఎలాగైతే ప్రాజెక్ట్, వర్క్‌షాప్‌లలో కలిసి పనిచేస్తారో అదే విధంగా బోర్డ్‌రూమ్‌లలోను సమిష్టి పనితీరు అలవర్చుకోవడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గంపా నాగేశ్వరరావును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగపు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూ నిర్వాసితులపై పోలీస్ లాఠీ చార్జ్ అంటూ తప్పుడు ప్రచారం సరికాదు

**-వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూ నిర్వాసితులపై పోలీసు లాఠీచార్జ్ అంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. ఎటువంటి సంబంధంలేని కొంతమంది వ్యక్తులు అంబేద్కర్ భవన్ ఆవరణంలో వున్న బాధితులను నిరాహార దీక్ష పేరుతో రెచ్చగొట్టి రోడ్లపై బైఠాయించే క్రమంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అక్కడే విధి నిర్వహణలో వున్న రోప్ పార్టీ పోలీస్ సిబ్బంది అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

సున్నితమైన అంశాన్ని సంచలనాత్మకం కోసం తప్పుడు వార్తను ప్రసారం చేయడం, ప్రచరించడం, ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. న్యూస్ కవరేజ్ కోసం ఇక్కడే ఉన్న మీడియా మిత్రులకు కనిపించని లాఠీచార్జి ఘటనను సోషల్ మీడియా, కొన్ని పత్రికల్లో రావడం సమంజసం కాదని అన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు

**-రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలలో విద్యార్థుల ఎంజాయ్.**







ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యా ర్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ లో ఎంజాయ్ చేశారు. తరత రాలుగా వస్తున్న హోలీ రంగుల వేడుకలలో చిన్నారులు పాఠశాలలో ఈ సంవత్సరం కూడా సంప్రదాయాన్ని కొనసా గించారు. ఈ సందర్భ ంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేళి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. అలనాడు బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల సంబరాలు నిర్వహించిన సాంప్రదాయాన్ని ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ హోలీ సంబరాల లో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ మరియు సహజ రంగులను హోలీ వేడుకలలో ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హోలీ ..... వసంత కేళి

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక విశిష్టత దాగి ఉంటుంది. దేశవ్యాప్తంగా హిందువులు జరుపుకునే పండుగల్లో హోలీ పండుగ కూడా ఒకటి. ప్రతియేటా ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షం పౌర్ణమి తిథి రోజు ఈ హోలీ పండుగను జరుపుకుంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హోలీ వేడుకలను నిర్వహిస్తారు. ఈ ఏడాది 2026 మార్చి 3 (మంగళవారం) హోలీ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు.

నిన్నటి నిరాశలను తుడిచేస్తూ, రేపటి ఆశలను చల్లుకుంటూ, ముఖానికి పూసిన రంగు వెనుక మనిషిలోని మమకారాన్ని చూపే అద్భుత ఘట్టం హోలీ. చిన్న పెద్ద, పేద ధనిక అనే భేదాలను రంగుల వెల్లువలో ముంచేసి, లోకమంతా ఒకటే అనే సమతా భావాన్ని చాటుతుంది. ప్రకృతి పులకించే ఈ వేళ.. ప్రతి మనసులో ఆనందంతో రంగులమయం చేయడమే హోలీ విశిష్టత.

**హోలీ వేడుకలు హోలికా దహనంతో ప్రారంభమవుతాయి.**

పౌరాణిక కథను అనుసరించి.. విష్ణునామస్మరణ చేస్తున్న ప్రహ్లాదుణ్ణి అంతం చేసేందుకు ప్రయత్నించాడు తండ్రి హిరణ్యకశిపుడు. కానీ ప్రతిసారీ తన భక్తుణ్ణి కాపాడుతున్నాడు.విష్ణువు. చివరి ప్రయత్నంగా.. మంటల్లో కాలకుండా వరం పొందిన తన సోదరి హోలిక ఒడిలో ప్రహ్లాదుణ్ణి కూర్చోబెట్టి చితికి నిప్పు పెట్టించాడు. దైవకృపతో ప్రహ్లాదుడు క్షేమంగా బయటపడగా, అపచారం చేసిన హోలిక కాలి బూడిదయ్యింది. ధర్మం ముందు అధికారం, అహంకారం తలవంచక తప్పదనేదే



సందేశం. ఈ ఘట్టానికి నిదర్శనంగా కామదహనం పేరిట కూడళ్లలో కట్టెలు పేర్చి, మంటలు వేస్తారు. మనలోని అసూయ, క్రోధం, స్వార్థం వంటి రాక్షస ప్రవృత్తులను ఆ అగ్నిలో ఆహుతి చేయాలన్నది దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశం.

**మనసుల కలయిక.. సామాజిక ఐక్యత:**

హోలీ రోజున ధనిక, పేద, యజమాని, సేవకుడు అనే తారతమ్యా లుండవు. రంగుల్లో మునిగి అందరూ ఒకేలా కనిపిస్తారు. హోదా కన్నా ప్రేమే ప్రధానంగా నిలుస్తుంది. అంతరాలు అదృశ్యమవుతాయి. పూర్వం వసంతకాలం వాతావరణ మార్పుతో వచ్చే చర్మ వ్యాధుల నుంచి రక్షణ పొందడానికి పసుపు, మోదుగపూల రంగులు, వేప వంటి ప్రకృతిసిద్ధమైన వాటిని వాడేవారు. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తూ' వినోదాన్ని పంచేవి.

# ప్రకృతిని వృద్ధి చెందనివ్వండి వన్యప్రాణులు బ్రతకనివ్వండి

**- ప్రపంచ వన్యప్రాణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ సందర్భంగా అధికారులు వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సత్తుపల్లి డివిజన్ పరిధిలోని తల్లాడ రేంజ్ లింగ గూడెం, కట్టుగూడెం విభాగాల సిబ్బందితో ఏఎం బంజర్ పిఎం శ్రీ హైస్కూల్లో వన్యప్రాణుల సంరక్షణ, జీవన వైవిధ్యాన్ని పరిరక్షించడం వంటి విధానాలపై విద్యార్థినీ విద్యార్థులకు అటవీశాఖ అధికారులు వివరించారు. సంరక్షణ అనేది జీవితానికి నిబద్ధత... ప్రకృతి వృద్ధి చెందనివ్వండి వన్యప్రాణులకు బ్రతకనివ్వండి... ఆరోగ్యకరమైన అడవులు అంటే ఆరోగ్యకరమైన గ్రహం... విలుప్తత శాశ్వతం పరిరక్షణ ఇప్పుడు వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. స్థిరమైన భవిష్యత్తు కోసం సహజ అవసాల పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. వన్యప్రాణుల రక్షణ పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సురేష్, ఎఫ్ఎస్ఓ కాలు, బీట్ ఆఫీసర్ అరుణ, గట్టు గూడెం సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత- పరిశుభ్రత కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

**- మున్సిపాలిటీ " స్పెషల్ డ్రైవ్ " కార్యక్రమంలో భాగంగా.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఎన్టీఆర్ కాలనీ లో సత్తుపల్లి మున్సిపాలిటీ " స్పెషల్ డ్రైవ్ " కార్యక్రమం ను సోమవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గం శాసనస భ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించినారు.గత మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే 100 రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు చేపడతామని చెప్పిన మాట ప్రకారం ఈరోజు ఎన్టీఆర్ కాలనీలో సోమవారం నాడు స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంను ఎమ్మెల్యే మట్ట దంపతులు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా,వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, కౌన్సిలర్స్ జగన్నాథం శ్రీను, శరత్, నజిమా షరీఫ్, ఉప్పు నాగలక్ష్మి,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలు వలతో ఘనంగా సన్మాని ంచి జ్ఞాపికను అందజే శారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినంది ంచారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**-వి. చంద్రశేఖర రావు (ఎస్సై )యం. రామ్ లింగారెడ్డి (ఎస్సై )జీ. డానియల్ ప్రభుదాస్ (ఎస్సై )ఈ కార్యక్ర మంలో ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# ముమ్మరంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు

## -జనసేన పార్టీకి ప్రజల నుంచి అత్యంత ఆదరణ లభిస్తోంది,-ఉసికల రమేష్



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)-**
జూలూరుపాడు మండలంలో జనసేన పార్టీకి ప్రజల నుంచి అత్యంత ఆదరణ లభిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ పేర్కొన్నారు.సోమవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి సభ్యత్వాల నమోదును ముమ్మరంగా చేయించారు. ఈ సందర్భంగా ఉసికల రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ మొదలు పెట్టిన పార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదును పార్టీ సిద్ధాంతాలను నమ్మిన ప్రతి ఒక్క జన సైనికులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో జనసేన సభ్యత్వాలు ముమ్మరంగా సాగుతున్నాయని,తామంతా బాధ్యతగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నామని తెలిపారు.జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు




ప్రమాదవశాత్తు మరణం సంభవించినట్లయితే వారి కుటుంబానికి ప్రమాద బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు పార్టీ ఇవ్వనుందని వెల్లడించారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 10వ తేదీ వరకే ఉండనుందని ఈ తక్కువ సమయంలోనే క్షేత్రస్థాయి నుంచి పక్కా ప్రణాళికతో సభ్యత్వ నమోదును అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదును జనసేన పార్టీ జనసైనికులు పూర్తి సమయాన్ని కేటాయించి గడువు రోజులలో దిగ్విజయంగా పూర్తి చేయ్యడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఉసికల రమేష్ తెలిపారు.

# మీ పాలనలో మరింత అభివృద్ధి జరగాలి

## -కలెక్టర్ అంకిత్ కు శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయ బృందం

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-**
నూతన కలెక్టర్ అంకిత్ పరిపాలనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరింత అభివృద్ధిపథంలో ముందుకు సాగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత్రికేయులు ఆకాంక్షించారు.ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ అంకిత్ ను సోమవారం కలెక్టరేట్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈక్రమంలో భద్రాద్రి జిల్లాలో కొన్ని పరిశ్రమలు ఉన్నప్పటికీ యువతకు మరింత ఉపాధి కల్పించేందుకు నూతన పరిశ్రమల ఏర్పాటుకు తమ వంతుగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. ముఖ్యంగా విద్యా, వైద్యం దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం వందే విధంగా ఎప్పటికప్పుడు



పర్యవేక్షణ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణికి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగే విధంగా చూడాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు,టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టి కొండ రవి, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు కాగితపు వెంకటేశ్వరరావు, ఎండి షఫీ, ప్రభాకర్ రెడ్డి, ఈనాడు సతీష్, నాగ చారి, రాము, ప్రవీణ్, ఉప్పల్, రాజ్ కుమార్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతంలో యువతే కీలకం

## -ఘనంగా ఖమ్మం జిల్లా స్థాయి 'యువ మాక్ పార్లమెంట్' ఉత్సాహం
## -మహిళలు అన్నిరంగంలో రాణించాలి జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారి వేల్పుల విజేత పిలుపు




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఖమ్మం: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అపారమైన మేధోసంపత్తి కలిగిన యువత చదువు, ఉద్యోగాల తో పాటు రాజకీయాల వైపు, నాయకత్వం వైపు అడుగులు వేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి యువ పార్లమెంట్ (District Youth Parliament) పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి.

### పార్లమెంటరీ విధానాలపై అవగాహన

ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులుగా మారి, సభా మర్యాదలను పాటిస్తూ దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై చర్చించారు. ప్రశ్నలు అడగడం, సమాధానాలు చెప్పడం, బిల్లులపై చర్చ వంటి అంశాల్లో తమ ప్రతిభను చాటారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ పనితీరు, చట్టాల తయారీ ప్రక్రియపై యువతకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనదాని కార్యక్రమ ముఖ్య అతిథి పాల్గొన్న జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారినీ వేల్పుల విజేత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేవలం ఓటు వారు వేయడమే కాకుండా, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సమస్యలను ప్రశ్నించే తత్వం, విశ్లేషణాత్మక ఆలోచనలు యువతను ఉత్తమ నాయకులుగా తీర్చిదిద్దుతాయనీ కొనియాడారు ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించగలం.

### రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక







ఈ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5 గురినీ ప్రథమ స్థానం ఎం అఖిల, ద్వితీయ స్థానం లావణ్య, తృతీయ స్థానం ఎం డి నదియా హసీన్, 4వ స్థానం పి హనుమంత్, 5వ స్థానం ఎస్ కె హుస్సేన్ బీ విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మరో 5 గురు ప్రతిభ సర్టిఫికేట్ అందజేశారు. మరో ముఖ్యఅతిథి 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావడం ద్వారానే నిజాయితీ గల నాయకుడు తయారు అవుతారని అన్నారు. ఖమ్మం రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయి యువ మాక్ పార్లమెంట్ (District Youth Parliamentకు ఎంపిక చేస్తారనీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి తెలిపారు.ప్రతినిధులు దేశ రాజధాని ఢిల్లీలో తమ గళాన్ని వినిపించే అవకాశం లభిస్తుంది. వికాసిత్ భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాను చందర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ జె రామారావు, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ అసోసియట్ ప్రొఫెసర్ ప్రవీణ్, జ్యూరీ సభ్యులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి వెంకటేశ్వర రెడ్డి, ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ అధ్యాపకులు డాక్టర్ డి ధనమూర్తి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రవి వర్ధన్, జ్యూరీ సభ్యులు తెలుగు అధ్యాపకులు వెంకటరమణ,మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్యామల దేవి, రాంకుమార స్వామి, కళాశాల అధ్యాపకులు చేకూరి రమేష్ అసోసియేట్ ప్రొఫెసర్ బొంద్యాల నాయక్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులురాలు డాక్టర్ ఎ చరిత్ర అద్దేపల్లి, అధ్యాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, రవిశంకర్ , విద్యార్థినులు మరియు జిల్లా యువజన అధికారులు పాల్గొన్నారు. విజేతలను అభినందిస్తూ, వారు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

# ఇరాన్ సుప్రీమో ఆయతుల్లా అలీ ఖమేని హత్య అమెరికా క్రూరత్వానికి నిదర్శనం

## - రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేని హత్యను రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రపంచంలోని యువత్ ముస్లిం సమాజం పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న సమయంలో అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై దాడులు నిర్వహించి హత్యలకు పాల్పడడం చట్ట విరుద్ధ చర్యలన్నారు. గత కొన్ని శతాబ్దాలుగా ఇజ్రాయిల్ పలీస్తిన మరియు గజాలో మరణ కాండం సృష్టించి వేలాది మందిని నిర్ధాక్షణంగా హతమార్చారని దీనికి విరుద్ధంగా ఇరాన్ ఒకే ఒక్కడు చివరి నిమిషం వరకు పోరాడుతూ అమరులయ్యాడని చరిత్రలో ఆయతుల్లా సైద్ అలీ ఖమేని పేరు ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు.ఇటువంటి దుర్మార్గపు చర్యల్ని భారత ప్రభుత్వం ఖండించాలని కోరారు.

# కల్లుగీత కార్మికులకి ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## -కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ డిమాండ్






**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
అర్హులైన గీత కార్మికులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి సంఘం జిల్లా కార్యదర్శి కొండం కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని ఆమేలను వెంటనే అమలు చేయాలని ఈరోజు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో బోడ పట్ల సుదర్శన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 2000 నుండి పింఛన్ 4 వేలకు పెంచుతామని అలాగే 50 సంవత్సరాలు దాటిన అర్హులైన గీత కార్మికులందరికీ మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అమలు చేస్తామని అన్నారు మీరు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు కొత్త పింఛన్లు గాని 2000 రూపాయలు 4000 రూపాయలు చేస్తామన్న హామీ అలాగే మిగిలిపోయిందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు మీరిచ్చిన ఆమెలని వెంటనే అమలు చేయకపోతే భవిష్యత్తులో సంఘము ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గీత కార్మికులు సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు సంఘం జిల్లా కార్యదర్శి కొండం కరుణాకర్ మాట్లాడుతూ కీత కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం రాబోయే రాష్ట్ర బడ్జెట్లో 5000 రూపాయలు కేటాయించాలని గత సంవత్సరం బడ్జెట్లో కేవలం 70 కోట్లు మాత్రమే కేటాయించి లేవనే పేరుతో కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఈసారైనా వేల కోట్లు కేటాయించి కార్మికుల సంక్షేమానికి వెంటనే ఖర్చు చేయాలని ఆయన అన్నారు ధర్నా చౌక్ నుండి గీత కార్మికులు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం చేరుకొని అక్కడ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సంఘం ప్రతినిధి బృందం కలెక్టర్ గారికి అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో కలిగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొక్క నాగేశ్వరరావు రెడ్డి మల్ల వెంకటయ్య బోడపట్ల నాగేశ్వరరావు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు మద్దెల పుల్లారావు బత్తిని ఉపేందర్ మరికంటి శ్రీను సంఘం జిల్లా నాయకులు జలగం వెంకట్రావు నాతి ఉపేందర్ కాసాని నాగేశ్వరరావు రాంబాబు లాలయ్య పరికపల్లి సుదర్శన్ గడ్డమీది వెంకటేశ్వర్లు సంగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# చెడుపై విజయానికి ప్రతీక హోలీ

## -విశ్వశాంతిలో హోలీ వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా రంగులతో ఆనందంగా జరుపుకొనే పండుగ హోలీ అని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం విశ్వశాంతి లో హోలీ పండుగ ప్రాధాన్యత తెలియజేస్తూ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రంగుల పండుగను పురస్కరించుకొని విద్యార్థులు రంగులు పులుముకొని శుభాకాంక్షలు తెలిపారు. రంగులు పులుముకోవడం అంటే ఒకరికొకరు ప్రేమను, స్నేహాన్ని,ఐక్యతను పెంచుకోవడమే అన్నారు. ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ హోలీ పండుగ ప్రజలలో ప్రేమను, ఐక్యతను పెంచుతుందన్నారు.

**హోలీ పండుగ వెనుక కథ.**

ఒకప్పుడు హిరణ్యకశిపుడు అనే రాక్షస రాజు ఉండేవాడు.అతను తానే దేవుడిని అని అందరూ పూజించాలనుకున్నాడు.కానీ అతని కుమారుడు ప్రహ్లాదుడు మాత్రం శ్రీమహావిష్ణువుకు భక్తుడిగా ఉండేవాడు. దీనికి హిరణ్యకశిపుడు చాలా కోపగించాడు. ప్రహ్లాదుడిని ఎన్నో విధాలుగా శిక్షించాడు.చివరకు హిరణ్యకశిపుడు తన చెల్లెలైన హోలిక సహాయం తీసుకున్నాడు.హోలికకు అగ్ని తగలదు అనే వరం ఉండేది. ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో పెట్టుకుని అగ్నిలో కూర్చుంది.

కానీ ప్రహ్లాదుడి భక్తి వల్ల అద్భుతం జరిగింది:హోలిక అగ్నిలో దహనమైంది.ప్రహ్లాదుడు సురక్షి తంగా బయటపడ్డాడు.ఇది మంచి చెడుపై గెలుస్తుంది అనే సందేశాన్ని ఇస్తుంది. ఇది చెడును దహనం చేసి మంచిని ఆహ్వానించడాన్ని సూచిస్తుంది.

# బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పంతంగి మారుతీ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పంతంగి మారుతీ నియమితులయ్యారు.ఖమ్మంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బత్తిని మధు గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.జిల్లా అధ్యక్షుడు బత్తిని మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె.వి. కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణానికి చెందిన పంతంగి మారుతీని నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ అధికారికంగా బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె.వి. కృష్ణారావు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి మారుతీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. రానున్న రోజుల్లో సంఘం అభివృద్ధికి మరింత కృషి చేసి సంస్థను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.తనను నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు మారుతీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు యాదవ్, జిల్లా గౌరవ సలహాదారు పద్మచారి, జిల్లా ఉపాధ్యక్షుడు పార్థసారథి, జిల్లా కార్యదర్శి మక్కాల వెంకన్న, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గునిగంటి వీరన్న, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నంశెట్టి రామకృష్ణ, బీసీ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని విద్యార్థినులకు భారీ ఉద్యోగావకాశం

## -పెంటగాన్ టెక్నాలజీస్ లో 16 మందికి ఏఐ మరియు డేటా సైన్స్ ఇంజనీర్లుగా నియామకం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన 16 మంది విద్యార్థినులు ప్రముఖ బహుళ జాతి సంస్థ పెంటగాన్ టెక్నాలజీస్, బెంగళూరు లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్ ఇంజినీర్లుగా రూ.6 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ నియామకం పొందారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థినిలను హృదయపూర్వకంగా అభినందించింది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ప్రాక్టికల్ నైపుణ్యాలు మరియు సమర్థవంతమైన క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ వల్లే విద్యార్థులు మంచి సంస్థల్లో ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ మా కళాశాలలో విద్యార్థులకు బలమైన అకడమిక్ పునాది తో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. సిద్ధాంత విజ్ఞానాన్ని ప్రాయోగిక నైపుణ్యాలతో సమన్వయం చేస్తూ విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేస్తున్నామని, ఇది విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం మరియు కళాశాల అందిస్తున్న నాణ్యమైన అకడమిక్--టెక్నికల్ శిక్షణ ఫలితమని తెలిపారు. మరింతమంది విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కళాశాల కట్టుబడి ఉందని, ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ మా కళాశాలలో అమలు చేస్తున్న బలమైన అకడమిక్ ప్రణాళిక, ఫలితాలపై దృష్టి సారించిన బోధనా విధానం మరియు నిరంతర శిక్షణ కార్యక్రమాల సమిష్టి ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్ తదితరులు పాల్గొని ఎంపికైన విద్యార్థినిలను అభినందించారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**



మండలంలోని ధర్మ తండా గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి కళ్యాణం మరియు బోనాల పండుగ సోమవారం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అలాగే మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించారు.శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి కళ్యాణం వేద పండితులు అయిన శ్రీ స్వామినాథన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ జరుపుల కిరణ్మయి భద్రునాయక్ దంపతులు, ఉప సర్పంచ్ ఒడిత్య నాగేశ్వరావు భూమిక దంపతుల చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. అమ్మవారి కళ్యాణ పీటలపై జరుపుల వీరన్న స్వాతి దంపతులు , శిమ రామకృష్ణ ఉమాదేవి దంపతులు, ఖమ్మం పాటి సోమయ్య రాణి దంపతులు కూర్చొని అమ్మవారి కళ్యాణం జరిపించారు. కళ్యాణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం వడిత్య హనుమ ( ఎం ఈ ఓ ), గుగులోతు లక్ష్మణ్ కుటుంబ సభ్యులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కృష్ణవేణి మహిపాల్ దంపతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జరుపుల వీరన్న, వడిత్య లచ్చిరాం, చెరుకుపల్లి వీరయ్య, జరుపుల పీక్య, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు హైస్కూల్ లో మధ్యాహ్న భోజనంను పరిశీలించిన సర్పంచ్...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**



మండలంలోని జీళ్ళచెరువు హైస్కూల్ లో మధ్యాహ్న భోజనం పథకాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ ఐతగాని వెంకటరమణ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు పెండ్ర అంజయ్య, ఐతగాని నవీన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తో కలిసి మె నూ ప్రకారం భోజనం, కూరలు ఉన్నాయా..? వాటిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని..విద్యార్థులతో మాట్లాడారు. అనం తరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరమణ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. పాఠశాలకు, విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలను పంచాయతీ నుంచి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# వెంకయ్య చిత్రపటానికి సిపిఐ నేతలు నివాళి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ 29వ డివిజన్ వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన పెద్ద వెంకయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం ఇంటి వద్ద దశదినకర్మను నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, 28వ డివిజన్ కౌన్సిలర్ దండి రంగారావు, 29వ డివిజన్ సిపిఐ సెక్రటరీ వెంపటి రాము, మున్సిపాలిటీ నాయకులు పొన్నెకంటి రామకృష్ణ, మేళ్లచెరువు గురవయ్య, మేళ్లచెరువు వెంకన్న, మేళ్లచెరువు రవి, ఆరెంపుల సతీష్, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, మేళ్లచెరువు నరేష్ , గుండె శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఫన్ ఫెస్ట్ కార్యక్రమం























**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

స్థానిక త్రివేణి పాఠశాల యాజమాన్యం వారు ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు స్థానిక హరిత గార్డెన్స్ నందు ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జంగాల గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఇలాంటి ఆటపాటల్లో కూడా ముందుండి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, అంతేకాకుండా పిల్లలందరూ కూడా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ నాగు బండి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువే కాకుండా, ఆటపాటలు ఫిజికల్ యాక్టివిటీస్ కూడా చాలా ముఖ్యమని అప్పుడే పిల్లలంతా కూడా మానసికంగా భౌతికంగా చాలా ఆరోగ్యవంతులుగా ఉంటారని, పిల్లలంత కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లాస్ టాపర్స్ కి, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకి, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకు మేమెంటోస్, అలాగే హౌస్ ట్రోఫీలను ఇచ్చి అభినందించారు, తదనంతరం జరిగిన కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి.

ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, సి ఓ అడ్మిన్ అప్పారావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ట్రోఫీలు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు... పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రదర్శనలను తిలకించి హర్షం వ్యక్తం చేశారు

# వెలుగుమట్లలో అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తాం

**-అభివృద్ధి కి మారుపేరు తుమ్మల**

**-ప్రతిపక్షాలు తుమ్మల పై బురద చల్లే ప్రయత్నం చేయడం తగదు**

**-ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ప్రతిపక్షాల తీరు మారలేదు**

**-విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాధా కిషోర్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

వెలుగుమట్లలోని భూదాన్ భూములలో ఇల్లు కోల్పోయిన అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అభివృద్ధి ప్రధాత అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అభివృద్ధి అంటేనే తుమ్మల అని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడుగా తుమ్మల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ప్రతిపక్షాలు ఆవాకుల చావాకుల పేలితే సహించేది లేదన్నారు. వెలుగుమట్ల లోని భూదాన్ భూములలో అక్రమార్కులు



దళారులు పేదవారి దగ్గర డబ్బులు తీసుకొని అక్రమంగా ప్లాట్లు కట్టబెట్టారని, దళారులు సొమ్ము చేసుకున్నారని అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 1983 నుంచి రాజకీయాలలో మచ్చలేని నాయకునిగా ఎదిగారని ఈ రాజకీయ పార్టీలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. నాడు కేటీఆర్ ,పువ్వాడ అజయ్ కుమార్ మంత్రులుగా ఉండి భూదాన్ భూముల్లో నిరుపేదలకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులు కాపాడడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. కేటీఆర్ ఖమ్మం వచ్చి రోడ్ షో చేసి వెళ్లారని విమర్శించారు. రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ కౌన్సిలర్ బెడద సత్యనారాయణ, దొడ్డా అశోక్,తాళ్లూరి హనుమంతరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ లు పాల్గొన్నారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**వైరా సూర్య ఆర్సి:--**



వైరా మున్సిపాలిటీ వైరా నూతన బస్టాండ్ నందు ఆర్యవైశ్య మహాసభ, వాసవి డైమండ్ క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, ఓ ఆర్ ఎస్ మరియు మంచినీళ్ల ప్యాకెట్లను నెమలి జాతరకు వెళ్లి ప్రయాణికులకు అందించారు, ఈ కార్యక్రమం వర్తక సంఘంఅధ్యక్షులువనమావిశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమశీలో ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ కట్టాకృష్ణార్జునరావు ఏదునూరి సీతారాములు వనమా వెంకటేష్ వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు లయన్ నంబూరు శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ వైరా అధ్యక్షురాలు మిట్టపల్లి మహాలక్ష్మి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొణతాలపల్లి వెంకట సుబ్బారావు నూకల ప్రసాదరావు కొల్లా రాంబాబు రంగా సింహాద్రి వజినేపల్లి చక్రవర్తి , మిట్టపల్లి నరసింహారావు గజ్జల కృష్ణమూర్తి వనమామల్లికార్జునరావు, రాయల లలిత కుమారి, గ్రంధి మంగమ్మ, గ్రంధి సత్యవాణి, మిట్టపల్లి సంధ్య రాయల అన్నపూర్ణ రాయల శ్రీదేవి సుగ్గల మాధవి వనమా వెంకటేష్. తదితరులు పాల్గొని అందించారు.

# బిసి సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా పంతంగి మారుతీ నియామకం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని బిసి జాతి బిడ్డలకు జరుగుతున్న అన్యాయాలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది . వారి చే బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా పంతంగి మారుతీ కి నియామక పత్రం అందించడం జరిగింది . మారుతీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ నుంచి బిసి సంక్షేమ సంఘం లో కొంత మంది నాయకులు చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు యాదవ్ , జిల్లా గౌరవ సలహాదారులు పద్మాచారి , జిల్లా ఉపాధ్యక్షులు పార్థసారథి జిల్లా కార్యదర్శి మక్కాల వెంకన్న , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గునిగంటి వీరన్న , యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నంశెట్టి రామకృష్ణ , బిసి ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# ఎస్వీయం లో ఘనంగా 'పర్యావరణ హిత' హోలీ వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక శ్రీనివాస నగర్ లోని ఎస్ వి యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల ప్రాంగణంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితమైన వాతావరణంలో జరుపుకున్నారు.రంగుల పండుగను పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రంగుల కేళిలో మునిగిపోయారు. ఈ ఏడాది పాఠశాల యాజమాన్యం పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని 'పర్యావరణ హిత హోలీ' పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఓంశ్రీ మాట్లాడుతూ, "హోలీ అంటే కేవలం రంగులు చల్లుకోవడం మాత్రమే కాదనీ,మనసులోని ద్వేషాన్ని వీడి స్నేహభావాన్ని పెంచుకోవాలని, అన్నారు.విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించని రీతిలో పండుగలను జరుపుకోవడం అభినందనీయం," అని పేర్కొన్నారు. సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పసుపు, బీట్రూట్, హెన్నా వంటి సహజ పదార్థాలతో రంగులను ఎలా తయారు చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ, "హోలీ అంటే ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకఅనీ, భక్త ప్రహ్లాదుని నమ్మకం ముందు హిరణ్యకశిపుని గర్వం, హోలిక కుతంత్రం ఓడిపోయిన రోజనీ,ఈ కథ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుందనీ,ఎన్ని ఆటంకాలు ఎదురైనా, సత్యం ధర్మం వైపు నిలబడే వారికే చివరికి విజయం లభిస్తుందని అన్నారు.మరో డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు మాట్లాడుతూ, హోలీ పండుగ కేవలం రంగుల కేళి మాత్రమే కాదని, అది సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.
నీటి వృధాను అరికట్టడంలో భాగంగా, రసాయన రంగులకు బదులుగా గులాబీ, బంతి వంటి రంగురంగుల పూల రేకులతో విద్యార్థులు హోలీ



ఆడుకున్నారు. హోలీ విశిష్టతను చాటిచెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు, నాటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటామని విద్యార్థులు చాటిచెప్పారు. వేడుకల అనంతరం విద్యార్థులందరికీ సంప్రదాయ మిఠాయిలను పంపిణీ చేశారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'హోలీ' వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హోలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందత న్మయత్వం చెందుతూ చిన్నారులు చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతలతో జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హోలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హోలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుం టున్నారంటూ హిందు పురాణాల ప్రకారం హోలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడుకోరికలను ధహింపచేసుకొని సమాజ హితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింపజేసు కోవాలంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలకమంటూ విలువలు, ఉన్నత ప్రమాణా లతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ




విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ పనిచేస్తుందంటూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, హోలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులకు పండుగల యొక్క ప్రాముఖ్యతలను, మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులందరూ ప్రకృతి హితమైన రంగులను మాత్రమే ఉపయోగించాలంటూ రసాయనికి రంగులను వాడి కాలుష్యాన్ని కలుగజేస్తూ ప్రమాదాలకు గురికావొద్దంటూ జాగ్రత్తలను తెలియజేస్తూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించాలి

## -మండల వ్యవసాయాధికారి.యం.రాధ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





ప్రకృతి వ్యవసాయం పై రైతు లకు అవగాహన కల్పించాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి.యం.రాధ సూచించారు. మండలం లోని చెన్నారంలో సోమవారం ప్రకృతి వ్యవసాయం పై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం రైతులతో ప్రత్యేక సమావేశం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయం ను ప్రోత్సాహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వలన భూమికి జీవ శక్తి పెరుగుతుందని అన్నారు. నీటి నిలువలు,మట్టి నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని అన్నారు. పంటలకు మంచి గిరాకి వస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు.వర్మి కంపోస్టు,గోమూత్రం,ద్రవ జీవామృతం వివిధ రకాలు వాడాలని సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టపోతుల నాగమణి, వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గ భవాని, మాజీ చైర్మన్ మానుకొండ శ్రీనివాసరావు,ఆదర్శ రైతులు మంకెన వెంకటేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్క రించారు.వేడుకల్లో కార్డి నల్ పూల అంతోని, ఖమ్మ ం మతపీఠాధిపతి సగిలి ప్రకాష్ లను ఎంపీ అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవ మతానికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి చిన్న స్వతంత్ర దేశమైన వాటికన్ సిటీ క్రైస్తవ మతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందన్నారు. ప్రపంచ కాథలిక్ విశ్వాసులను ఏకతాటిపైకి తెచ్చే కేంద్రంగా వాటికన్ నిలుస్తోందని, శాంతి, ప్రేమ, సేవా భావాలే క్రైస్తవ మత ప్రధాన సందేశమని వివరించారు.కరుణగిరి పుణ్యక్షేత్రం కూడా ఆ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతిబింబంగా జిల్లాలో విశ్వాసులను ఆకర్షిస్తోందని ఎంపీ అన్నారు. మన తెలుగు వ్యక్తి పూల అంతోనీకి కార్డినల్ గా అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ఆయనను సత్కరించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో..: ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, కౌన్సిలర్లు ఏనుగు స్వర్ణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్పర్సన్ ను డాక్టర్ కాపా చంద్రకళను సన్మానించిన

## - లయన్స్ క్లబ్ జిల్లా 320ఙ గవర్నర్

## -వైరా క్లబ్ నుండి ఆరుగు రు గా కౌన్సిలర్లుగా గెలవడం అభినందనీయం

## -పి ఎం జె ఎం మదన్మోహన్ రేపాల





**వైరా సూర్య ఆర్సి :--**
ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్టిక్ 320 ఈ గవర్నర్ మదన్మోహన్ రేపాల ఆధ్వర్యంలో ఆదివారంరాత్రి వైరాలోని మున్సిపాలిటీ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ను శాలువాతోఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్ రేపాలమాట్లాడుతూ పట్టణ ప్రజలు కౌన్సిలర్లు సహకారాలతో పట్టణ సమస్యలు పరిష్కరించడం పాటు మౌలిక వసతులు కల్పించాలని పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్ది ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఆరుగురు గెలుపొందటం పట్ల అభినందించారు ప్రజలకు సేవనందించడంలోని సంతృప్తి ద్వారా ప్రజల మనల్ని పొందుగలుగుతామని ఈ మున్సిపల్ ఎన్నికలు వైరాలో నిరూపించాయని ఆయన తెలిపారు జిల్లా 320లో లయన్స్ సభ్యులు నలుగురు మున్సిపల్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రువరలక్ష్మి మున్సిపల్ వార్డులో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం అభినందించ తగ్గ విషయమని ఆయన తెలిపారు. వరలక్ష్మిశ్యాంబాబు, దంపతులను ఆయన ఈ సందర్భంగా అభినందించి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో లయన్ లేడీ విజయలక్ష్మీ విడిజీ వన్ లయన్ , కేవీ ప్రసాద్, విడిజీ టు కోడే సతీష్ కుమార్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు యానాల మోహన్ రెడ్డి యరాల ప్రభాకర్ రెడ్డి డిసిఎస్ రామకృష్ణ చిలుకూరి, డిసిటి అశోక్ రెడ్డి గట్టుపల్లి, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా నాయకులు శ్రీకాంత్ తోటకూర తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు న్యాయం చేయాలి

### -ఎమ్మార్పీఎస్,ఎం.ఎస్పీ డిమాండ్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్);

ఖమ్మం వెలుగుమట్ల భూధాన్ భూముల్లో గత పది సంవత్సరాలుగా వారి రెక్కల కష్టంతో కూలి పనులు చేస్తూ చేస్తూ, రూపాయి రూపాయి కూడా పెట్టుకుని నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని ఎటువంటి సౌకర్యాలు లేకుండా అక్కడ అనేక ఇబ్బందులు పడుతున్న దాదాపు 750 మంది పేద వర్గాల నివాస గృహాలను  మున్సిపల్ అధికారుల. ఆధ్వర్యంలో అట్టడుగు పేద వర్గాల ఇండ్లను కూల్చివేసి వారిని... నిరాశ్రయులు చేశారని వారికి తక్షణమే న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ,ఎం.ఎస్పీ డిమాండ్ చేశాయి. సర్వేనెంబర్ 147,148, 149 లోగల 62.7 కుంటల భూమిలో పేదల ఇండ్లు ఉంటే, మిగతా భూమి ఏమైందనీ ప్రశ్నించారు. పేదలకు ఎటువంటి సమాచారం లేకుండా వారి ఇండ్లను నేలమట్టం చేసిన ఆ ప్రదేశంలోనే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు కూల్చివేసిన వారి అందరికీ వెంటనేనష్టపరిహారం చెల్లించాలనీ నిరాశ్రయులైన అందరికీ అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రతినిధి బృందం వెలుగుమట్ల భూధాన్ భూముల నిరాశ్రయులైనపేదలను స్థానిక ఖమ్మం నగర కేంద్రంలో ఉన్న అంబేద్కర్ భవన్,టీటీడీసీ భవనంలో ఉన్న నిరాశ్రయులను పరామర్శించారు సంఘటన వివరాలను తెలుసుకొని ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతని వ్యక్తం చేస్తూ.... పేదలను నిరాశ్రయులను చేసి చెట్టుకొ కరిని పుట్టకొకరిగా వెలివేసిన వారినందరిపై కఠిన చర్యలు తీసుకొని కూల్చిన ప్రదేశంలోనే పక్కా గృహాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని బాధితుల పక్షాన డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పక్షాన మీకు పూర్తిగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్పీ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, నగర నాయకులు,ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, తూరుగంటి అంజయ్య మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, కూరపాటి సునీల్



మాదిగ, కొలికపోగు పోగు వెంకటేశ్వరరావు మాదిగ, గాజుల నరసింహా రావు మాదిగ, తూరుగంటి రాము, దుడ్డేలా సైదులు, తోళ్ళ సురేష్, మంద గోపాలరావు,తోళ్ళ వెంకన్న, కుక్కల శ్రీను, చిర్రా ఉపేందర్, ఉపేందర్ కొలిగ పోగు ప్రభు, బుట్టి నాగేశ్వరరావు సురేపల్లి వెంకట రత్నం, మేకల రాజు, ఉపేందర్, కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు

# జవ్వాజి కోటమ్మకు పలువురు నివాళి



వైరా సూర్య ఆర్సి:-

వైరా మండలం తాటిపూడి గ్రామంలో ఇటీవల మరణించిన జవ్వాజి కోటమ్మ దశదిన కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు నాయకులు కోటమ్మ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగా రావు, తాటిపూడి సర్పంచ్ జావ్వాజి అశ్విని నాగరాజు, పమ్మి అశోక్ ,పోలా శ్రీనివాసరావు, తేళ్ళూరి విరయ్య ,జావ్వాజి క్రిష్ణాయ్య, వీరంశెట్టి సీతారాములు,చల్లా సతిష్,శివ,సతిష్, రాంబాబు,వేల్పుల నారాయణ,

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

### -చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ - మాజీ ఎంపీ నామ

ఖమ్మం (సూర్య బ్యూరో):



రంగుల పండుగ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని నామ కోరుకున్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలి యుఎస్ఎఫ్ఐ

### -స్పెషల్ క్లాసుల పేరుమీద విద్యార్థులను రాత్రి 9 గంటల వరకు ఒత్తిడికి గురి చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారికి వినతి. ఈ యొక్క వినతి అనంతరం యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ మాట్లాడుతూ కనీసం ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు సంఘం సర్వేలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి అవసరమైన ప్రాథమిక సదుపాయాలు పూర్తిగా అందించాల్సిన అవసరం ఉంది. పాఠశాల భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం, ఫ్యాన్లు, బెంచీలు, పుస్తకాలు, డిజిటల్ క్లాస్‌రూమ్స్ వంటి మౌలిక వసతులు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సమృద్ధిగా ఉండేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. అలాగే ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి, ప్రతి పాఠశాలలో సరిపడా సిబ్బందిని నియమించాలి అన్నారు జిల్లాలో పీఈటీ పోస్టులు చాలా పెండింగ్ ఉన్నాయి వాటిని ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఆయన తెలియజేశారు అదేవిధంగా జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో 10వ తరగతి విద్యార్థులపై అధిక సమయపట్టిక (ఎక్స్ట్రా టైమింగ్ అవర్స్) కారణంగా తీవ్ర ఒత్తిడి పెరుగుతున్నట్లు తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం తొందరగా



ప్రారంభమై రాత్రి వరకు కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. విద్యార్థులను అధిక ఒత్తిడి కారణంగా ఆందోళన, నిద్రలేమి, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశముంది. విద్య అనేది కేవలం మార్కుల కోసం మాత్రమే కాకుండా, సమగ్ర అభివృద్ధి కోసం ఉండాలి అని ఆయన అన్నారు విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థ పై చర్య తీసుకోవాలని విద్యా అధికారులను ఈ సందర్భంగా ఆయన కోరారు

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కాప చంద్రకళ

### -చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ

### -మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ

వైరా సూర్య ఆర్ సి :-



రంగుల పండుగ హోలీ సందర్భంగా మున్సిపాలిటీలోని ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని ఆమె తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికరరంగులనుఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయనఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని చంద్రకళ కోరుకున్నారు.

# పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు



– కలెక్టర్ అంకిత్.

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని సోమవారం ఐడీఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు 1980లలో మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్‌గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని, సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో అయన చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన దోసపాటి పిచ్చేశ్వరరావు



అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్‌ను సోమవారం ఎస్ స్కేటీ గ్రూప్స్ అధినేత, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను శాలువాతో సత్కారం చేసి, పుష్పగుచ్ఛం అందజేసి, జ్ఞాపికను సమర్పించారు. జిల్లాలో విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి రంగాల్లో తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ట్రస్టులు,స్వచ్ఛంద సంస్థలు సహకరించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

## కాలినడకన గోటి తలంబ్రాలతో భద్రాచలం వెళుతున్న భక్తులు

–అన్నదానం ఏర్పాటు చేసిన గోసు రామారావు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–కాలినడకన గోట్టి తలంబ్రాలతో భద్రాచలం వెళుతున్న రామ భక్తులకు అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు గోసు రామారావు యాదవ్ అన్నదానం చేసారు. మండలంలోని పడమట నరసాపురం గ్రామంలో సోమవారం ఖమ్మం వైపు నుంచి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దర్శనార్థం గోటి తలంబ్రాలతో పాదయాత్రగా బయలుదేరి వెళుతున్న భక్తులకు మార్గమధ్యంలోని పడమట నర్సాపురం గ్రామంలో రామారావు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద పాదయాత్రగా వెళుతున్న భక్తులు భోజనాన్ని అందించారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలి

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– (ఏఐటీయూసీ) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణాఫర్ లు డిమాండ్ చేశారు. సోమవారం కార్పొరేట్ పరిధిలోని సెక్యూరిటీ గార్డుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ అప్గ్రేడ్ అయి కార్పొరేన్ గా మారినందున తక్షణమే బి కేటగిరి వేతనాలు రోజుకు రూ 893లు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత అధికారులకు,కార్మిక శాఖ అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. బి కేటగిరి వేతనాలు అమలకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రతి నెల 7వ తేదీలోగా వేతనాలు చెల్లించేట్లుగా చర్యలు తీసుకోవాలని,ప్రైవేట్ గార్డ్స్ అందరికీ విధి నిర్వహణకు అవసరమైన పరికరాలను కాంట్రాక్టర్ సరఫరా చేసేటట్లుగా ఎస్ అండ్ పీసీ అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. గార్డ్స్ అందరికీ ఈఎస్ఐ అమలయేటట్లుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులతో పాటు ప్రైవేట్ గార్డ్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఒడ్డున భూములు.. గోదావరిలో తవ్వకాలు

–ఇసుకాసురులకు అధికారుల అండదండలు



–ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకుల డిమాండ్

మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) – మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం, చిక్కుడుగుంట గ్రామాల వద్ద గోదావరిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని.. ఒడ్డున పట్టాభూములు ఉంటే వాటి పేరుతో గోదావరిలో అక్రమ మైనింగ్ చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆరోపించారు. సోమవారం స్థానిక స్నేహ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పంటలు పండుతున్న భూముల పేరున ఇసుక తవ్వకాలు చేపట్టవచ్చని అనుమతులు ఇచ్చిన రెవిన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టాభూముల్లో ఇసుక మేటను తొలగించి సేద్యం చేసుకునే విధంగా మేటలు తొలగించాలి. కానీ ఇసుక మేటలే లేని భూములకు అనుమతులు పొంది గోదావరి నదిలో సుమారు 25 అడుగుల వరకు లోతుగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక ర్యాంపులను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. సాంబాయిగూడెంలో జరుగుతున్న అక్రమ ఇసుక క్వారీలపై జిల్లా కలెక్టర్, టిజిఎండిసి జిల్లా అధికారులు, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోగే చందర్ రావు, మండల బీజేపీ అధ్యక్షులు పట్టా భిక్షపతి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుంజా రామకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మీసాల దుర్గారావు,బీజేపీ పట్టణ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సద్గురు శ్రీ సంత్ సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

–టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)– నీతి, నిజాయితీ, ధర్మం వంటి సత్యమార్గాలు బోధించిన సంత్ సేవాలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజం ముందుకెళ్లాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. ఎదురుగడ్డలో ఆదివారం నిర్వహించిన సేవాలాల్ 287వ జయంతి ఉత్సవాల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్,జేఏసి ఛైర్మన్ లక్ష్మణ్ నాయక్ లతో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకు వచ్చిన మహనీయుడు సంత్ సేవా లాల్ అని కొనియాడారు. వివాహం చేసుకోకుండా సమాజ సేవకే జీవితాన్ని అంకితం చేసి బంజారులకు మూడు నమ్మకాలపై అవగాహన కల్పించిన గొప్ప సంస్కర్త అని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,మాజీ సొసైటీ అధ్యక్షులు మండె. వీరహనుమంతరావు, కార్పొరేటర్లు స్వప్న, నగేష్, సర్పంచ్ లు గుగులోతు బాబు,అరుణ్,వీరన్న, లైలా , నాయకులు బోజ్యానాయక్, అర్జున్ రావు,వశ్యానాయక్, విజయలక్ష్మీ జెఏసి నాయకులు రమేష్, ప్రసాద్, యువ నాయకుడు విఘ్నేష్,డాక్టర్ లు వెంకన్న, బిందుశ్రీ,మతపెద్దలు,మహిళలు, యువకులు ,నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు పదోన్నతులు

**– ఉత్తర్వులు అందజేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్.**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యూ ఎ ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి ఒకటో తేదీ నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్, టైం రేటెడ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం 21 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు. వారిని సోమవారం జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి, సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా ఈరోజు అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం(ఫైనాన్స్) ఈ. భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు మరియు ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# జైరా బురఖా అండ్ ఫాన్సీ స్టోర్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో చిన్న బజార్ ర్యాంక ఎలక్ట్రికల్ లైన్ లో మహమ్మద్ రషీద్ నూతన బురఖా అండ్ ఫాన్సీ స్టోర్ ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగూడెంలో మొట్ట మొదటిసారిగ బురఖా హౌస్ స్థాపించి బాంబే నుంచి దిగుమతి చేసి హోల్ సేల్ ధరలకే కొత్తగూడెం ప్రజానీకానికి అందుబాటులో కి తెచ్చిన అబ్దుల్ రషీద్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీమ్ ఖురేషి, సీనియర్ జర్నలిస్ట్ ఏం ఏ వాహబ్,డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మాక్బుల్ ఖురేషి ,ఇక్బాల్ ఖురేషి, సిపిఐ యువ నాయకులు ఎండీ.జహీర్ అలీ, ఎండీ ఇర్ఫాన్,సైద్ తాజద్దీన్, ఎం.డి షరీఫ్, మైనార్టీ నాయకులు అభిద్ హుస్సేన్, పల్లపోతు సాయిబాబా, జాఫర్ ఖురేషి శ్రీనివాస్ రెడ్డి, బాబర్, ఎండీ జమాల్, ఎండీ ఫరీద్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# అడవికి మేతకు వెళ్లిన కోడెదూడ దుర్మరణం

**–గుర్తు తెలియని వ్యక్తులు చంపి ఉంటారని పోలీసులకు తెలిపిన దూడ యజమాని**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండల పరిధిలోని బొజ్యా తండాకు చెందిన బానోతు వీరన్న చెందిన కోడెదూడ అడవికి మేతకు వెళ్లి దుర్మరణం పాలయ్యింది. గత మూడు రోజుల నుంచి దూడ కనిపించకపోవడంతో రైతు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకసాగమని రైతు వీరన్న తెలిపాడు. సోమవారం గ్రామానికి చెందిన రైతులు తమ పశువులను అడవికి తోలుకు వెళ్లారని అడవిలో పశువు చనిపోయి దుర్వాసన వస్తుండడంతో దగ్గరికి వెళ్లి చూడగా వీరన్నకు చెందిన దూడగా గుర్తించి సమాచారం అందించాని రైతు తెలిపాడు. తాము వెళ్లి చూడగా దూడ వెనక భాగం తొలగించి ఉండడాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తులు దూడను చంపి మాంసాన్ని తీసారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు రైతు వీరన్న తెలిపాడు. జూలూరుపాడు పోలీసులు అటవీ ప్రాంతంలో దూడ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు.



# డిప్యూటేషన్ పై ఉన్న ఈపి ఆపరేటర్లను కొత్తగూడెం తీసుకురావాలి

**–ఏరియా జీఎంకు వినతిపత్రం అందజేసిన టీబీజీకేఎస్ నాయకులు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– జె.వి.ఆర్,కిష్టారం ఓసీలలో డిప్యూటేషన్ పై చేస్తున్న ఈపి ఆపరేటర్స్, అన్ని డిజిగ్నేషన్ల ఉద్యోగులను వికే సీఎంకు తీసుకురావాలని టీబీజీకేస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుకు వినతిపత్రం అందించారు.అనంతరం కాపు కృష్ణ మాట్లాడుతూ గతంలో కొత్తగూడెం ఏరియా లోని జీకే ఓసి వికే సీఎం ఓపెన్ అయ్యేంతవరకు జేవిఆర్, కిష్టారం ఓసీలకు ఈపి ఆపరేటర్స్, ఇతర డెసిగ్నేషన్ల ఉద్యోగులను డిప్యూటేషన్ పై పంపించడం జరిగిందని పేర్కొన్నారు.వి కే సి ఎం ఓపెన్ అయిన సందర్భంగా డిప్యూటేషన్ పై ఉన్న వారందరినీ వీకే సీఎం కు మరల అందరిని సీనియార్టీ ప్రకారం పిలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంల గడప రాజయ్య వైస్ ప్రెసిడెంట్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ విజయ్ కుమార్, మాదాసి ఈశ్వర్ బోరింగ్ శంకర్, బూర్గుల రవికుమార్, తిరుపతయ్య, శేఖర్ రెడ్డి, ఓం ప్రకాష్, అశోక్, జోసఫ్, లక్ష్మణ్, రాజీరు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్

కొత్తగూడెం,సూర్య(మేజర్న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ని వారి కార్యాలయంలో సోమవారం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్వాల్ ,వెంకటేశ్వర రెడ్డి,రాజేంద్రప్రసాద్, ఆనంద్, పల్లపోతు శ్రీనివాస్, జిల్లా లోని రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

